# మహాత్మా జ్యోతిబాఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

ప్రకటన సంఖ్య ఇ/3311/2023 | తేది 04-03-2023

**మహాత్మా జ్యోతిబాఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 6, 7 మరియు 8వ తరగతిలో 2023-24 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న సీట్లకు ప్రవేశ ప్రకటన**

1. మహాత్మా జ్యోతిబాఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బిసి బాల, బాలికల పాఠశాలల్లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను 6వ, 7వ, 8వ తరగతి (ఇంగ్లీషు మీడియం)లో **ఖాళీ సీట్లలో** ప్రవేశం కొరకు బిసి, **ఎంబిసి**, ఎస్సి, ఎస్టి మరియు ఇబిసి లకు చెందిన తెలంగాణలోని 33 జిల్లాల విద్యార్థినీ విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము. **తేది 10-05-2023న** జరిగే ప్రవేశ పరీక్షలో కనబరచిన ప్రతిభ మరియు రిజర్వేషన్ ఆధారంగా విద్యార్థులు ఎంపిక చేయబడతారు.
2. పాత జిల్లాల వారీగా, తరగతుల వారీగా, కేటగిరివారీగా ఖాళీల వివరాలు పట్టిక-1లో ఇవ్వబడినవి.
3. ***పాత జిల్లాల ప్రాతిపదికన తరగతిలో, ఏ కేటగిరీలో ఖాళీలు ఉన్నాయో , ఆ కేటగిరీకి సంబంధించిన వారే దరఖాస్తు చేసుకోగలరు.***
4. **ప్రవేశమునకు అర్హత :**
   a) **6వ తరగతి లో ప్రవేశము కోరు** విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో **2022-23** సం.లో **5 వ తరగతి చదివి** ఉండాలి **మరియు 31/08/2023 నాటికి 12 సంవత్సరాలకు మించకూడదు. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.**

   b) **7 వ తరగతి లో ప్రవేశము కోరు** విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో **2022-23** సం.లో **6వ తరగతి చదివి** ఉండాలి **మరియు 31/08/2023 నాటికి 13 సంవత్సరాలకు మించకూడదు. ఎస్సి/ఎస్టిలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.**

c) **8 వ తరగతి లో ప్రవేశము కోరు** విద్యార్థులు సంబంధిత జిల్లాలోని ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో **2022-23** సం.లో **7వ తరగతి చదివి** ఉండాలి **మరియు** 31/08/2023 **నాటికి** 14 **సంవత్సరాలకు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు 2 సంవత్సరాల మినహాయింపు కలదు.**

d) **విద్యార్థులు ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 2021 -22 మరియు 2022-23 విద్యా సంవత్సరములలో నిరవధికంగా విద్యను అభ్యసించి ఉండవలెను. UDISE ఆధారంగా ప్రవేశాలను కల్పించబడును.**

5. విద్యార్థుల తల్లిదండ్రుల/సంరక్షకుల సంవత్సర ఆదాయం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు రూ.1,50,000/- పట్టణ ప్రాంత విద్యార్థులకు రూ.2,00,000/- కు మించరాదు.

   పూర్తి వివరాలకు https://mjptbcwreis.telangana.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

6. **దరఖాస్తు చేయు విధానం:** అభ్యర్థులు పై అర్హతలను పరిశీలించుకుని సంతృప్తి చెందిన తరువాత ఏదేని PAYMENT GATEWAY ద్వారా కానీ, ఆన్‌లైన్ ద్వారా కానీ రూ. 100/- చెల్లించి, https://mjptbcwreis.telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో తేది **07.03.2023** నుండి **20.04.2023** లోగా దరఖాస్తు చేసుకోవాలి.

7. హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ తేదీ: **02.05.2023**

పూర్తి వివరాల కొరకు ఏదైనా మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం, హైదరాబాద్ లో **గల** సంస్థ కార్యాలయంలో, కార్యాలయ పని వేళల్లో స్వయంగా కానీ లేదా ఈ క్రింది ఫోన్ నెంబరులో సంప్రదించగలరు. 040-23328266, 23322377.

**సం/- డా.మల్లయ్య బట్టు,**

కార్యదర్శి,

మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల

సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, హైదరాబాద్

ఉప కార్యదర్శి

మ.జ్యో.పూ.తె.వె.త.సం.సంఘం